



# నిజమైన సోమరిపోతులు

ఒక షావుకారు సోమరిపోతులకు ప్రత్యేకంగా ఒక సత్రం కట్టించాడు. ఆ వూళ్ళో వున్న సోమరిపోతులంతా వచ్చి ఆ సత్రంలో చేరారు.

ఒక రోజు షావుకారు సత్రాన్ని పరీక్షిద్దామని వచ్చాడు. గుమాస్తాని పిలిచి సోమరిపోతుల్నందర్నీ చూడాలని వుందని తీసుకు రమ్మనమన్నాడు. గుమాస్తా వెంటనే వెళ్లి సోమరిపోతుల్నందర్నీ తీసుకువచ్చాడు. కాని ఇద్దరు సోమరిపోతులు రాలేదు. వాళ్ళిద్దరూ ఎక్కడ వున్నారో అని షావుకారు, గుమాస్తా లిద్దరూ సత్రంలో వున్న గదులన్నీ వెదకటం ప్రారంభించారు. చివరికి ఒక గదిలో వాళ్ళ సంభాషణ వినిపిస్తోంది. ఇద్దరూ తలుపువద్ద నిలబడి ఆ సంభాషణని అలకిస్తున్నారు.

మొ.సో:- ఒరేయ్, నా చేతిలో గారెల్ని త్రుంచటం బద్ధకంగా వుందిరా. కొద్దిగా ముక్కలుచేసి నా నోట్లో వేస్తావూ?

రెం.సో:- నాకు మరీ బద్ధకంగా వుందిరా. ఇప్పుడే పెరుగు పోసుకుని భోజనం చేశానేమో లేవలేకుండా వున్నానురా! మూతి గూడా కడుక్కోలేదేమో ఇపుడు నా మూతి కుక్క నాకుతోంది. గన్క నీవు ముందర ఈ కుక్కని తోలావంటే, తర్వాత నీ గారెల సంగతి నేను చూస్తారా!

వాళ్ళిద్దరి సంభాషణ విని షావుకారు, గుమాస్తా లిద్దరూ పొట్ట చెక్కలయ్యేట్టు నవ్వుకున్నారు. నిజమైన సోమరిపోతులు వీళ్ళిద్దరే అనుకుని మిగిలిన వాళ్ళందర్నీ తరిమేశారు.

కె. యస్. గిరీశ్వరరావు.

# అవమానం

మాకు ఒక తెలుగు లెక్చరర్ వున్నాడు. ఆయనకు ఆడపిల్లలంటే ఎందుకో తగని మంట. అవకాశం చిక్కినపుడల్లా వాళ్ళను సూటిపోటిమాటలని ఏడిపించేవారు. ఒకనాడేం జరిగిందంటే ఆయన హాజరు తీసుకుంటున్నాడు. మా క్లాసులో 54 వ నెంబరు ఒక గరల్‌ది. ఆ వేళ 54 వ నెంబరు పిలిచేటప్పటికి ఆ అమ్మాయి పలుకకుండానే ఎవరో విద్యార్థి రిప్లై యిచ్చేసాడు పోనీలే అని రెండవసారి పిల్చాడు. ఈ దఫాకూడా మరియొక కుర్రవాడు సమాధానమిచ్చాడు. ఆ అమ్మాయి వచ్చిందని తెలిసి కూడా ఆ అమ్మాయిచేతే జబాబు చెప్పించాలని మరల పిల్చేటప్పటికి మరియొక కుర్రవాడు జబాబిచ్చాడు అప్పుడా లెక్చరర్ 54 కు ఇంతమందున్నారా అన్నాడు. క్లాసంతా ఒక్కసారే గొల్లు మన్నారు. పాప మా అమ్మాయి తల దించేసుకుంది. ఏం చేస్తుంది పాపం

కె. సత్యనారాయణ రెడ్డి.

* * *

# దైవభక్తి

ఒక వూరిలో ఒక గొప్ప దేవాలయం ఉండేది. ప్రతీ ఏట అక్కడ దేవునికి ఉత్సవం చేసేవారు. అది ఒక రకం మహత్మ్యమైన దేవాలయం. ఎవరయితే ఎక్కువ దైవభక్తితో ఆ దేవుని పూజిస్తారో వారికి బంగారంపళ్లెం వారి పేరు రాసి క్రిందపడేది. ఒక ఏడు అందరు ఇరవై నాలుగుగంటలు నాకొస్తుందంటే నాకొస్తుంది అని దేవుని మీద వారికి తోచిన పద్యాలు శ్లోకాలు, భక్తిలేకుండా పూజించేరు. ఒక కుర్రవాడు మాత్రం ఒక నిముషము మాత్రమే భక్తితో పూజించేడు. ఉత్సవం అయింది. ఒక బంగారు పళ్లెం ఈ కుర్రవాడి పేరు రాసి పడింది. పూజారి అది అతని కిచ్చేశాడు. అందరూ ఆశ్చర్య పడ్డారు. మేము ఇంతసేపు పద్యాలు పాడితే, వాడు ఒక నిమిషము పాడితే వాడి కిచ్చేరని ఆశ్చర్యపడ్డారు.

ఎందుచేత ఆ కుర్రవాడి కొచ్చిందంటే అందరూ భక్తి లేకుండా ఇరవై నాలుగు గంటలు పాడేరు. అబ్బాయి మాత్రము భక్తితో ఒక నిమిషము పాడిన చాలు. భక్తి లేకుండా ఎన్ని నిమిషాలు పాడిన లాభం లేదు.

బి. రాధాకృష్ణమూర్తి.

* * *

# గుణపాఠం

మా హిస్టరీ లెక్చరరుగారు బహు చమత్కారి. తలనొప్పి తెచ్చే చరిత్రను మా అందరికి నవ్వించి రమ్యుగా చెప్పేవారు. ఆయన మాటకు మాట అనేయడంలో బహు నేర్పరి. కొంటెతనానికి బహుముఖ ప్రజ్ఞావంతులమైన మా ప్రముఖులందరం ఆయన్ని ఏడిపించబోయి ఎప్పుడూ భంగపడేవాళ్లం.

ఓ రోజు మా ఎకనామిక్స్ లెక్చరరు శలవు పెట్టుటచే సెకెండు అవరు ఆయన క్లాసు మా హిస్టరీ లెక్చరరు తీసుకోడానికై బోర్డుపై "History lecturer is going to take up his classes in the second hour" అని వ్రాయించేరు. ఫస్టవరు అవగానే మాలో ఒక కోణంగి జాగ్రత్తగా 'classes'లో 'c' చెరపివేశాడు. లెక్చరరుగారు వచ్చి బోర్డుపై నున్న "History lecturer is going to take up his lasses in the second hour" అని చదువుకుంటుండగా ఫకాలు మన్నాం. ఆయన